క్లుప్తంగా

అందరూ బాగుండాలి


ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన శనివారం ‘సాక్షి’తో మాట్లాడారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అందరికి మంచి జరగాలని, అన్ని రకాల పంటలు బాగా పండి మంచి దిగుబడితో రైతులు అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

సుఖ సంతోషాలతో ఉండాలి


సునీతారెడ్డి

నర్సాపూర్: రాష్ట్ర ప్రజలందరు కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. శనివారం ఆమె ‘సాక్షి’తో మాట్లాడారు. 2023 కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అందరికి మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి సునీతారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు


మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ జిల్లా ప్రజలకు మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 సంవత్సరంలో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

వరి నారుమడి పరిశీలన


నారుమడిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త రాహుల్

రేగోడ్(మెదక్): మండలంలోని కొత్వాన్‌పల్లి గ్రామంలో యాసంగిలో వేసేందుకు సిద్ధం చేసిన వరి నారుమడిలను ఏరువాక కేంద్రం సంగారెడ్డి శాస్త్రవేత్త రాహుల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. జింకు లోపం వలన ఆకులపై ఏర్పడిన తుప్పు మచ్చల నివారణకు జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. నారు ఆరోగ్యంగా పెరగడానికి కార్బెండాజిమ్, మాంకోజెబ్ మిశ్రమం మందును కలిపి పిచికారీ చేయాలి. కాండం తొలుచు పురుగు భారి నుంచి కాపాడుకోవడానికి కార్బోఫురాన్ 3జీ గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలని, సూచనలు పాటిస్తే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ జావిద్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఏఈఓ భూలక్ష్మి, రైతు సుధాకర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం


మందులు అందిస్తున్న కౌన్సిలర్లు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ కాలేజీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని మున్సిపల్ కౌన్సిలర్లు రాజేందర్, బుచ్చేష్ యాదవ్ ప్రారంభించారు. శిబిరంలో పరీక్షలు చేయించుకున్న అనంతరం అవసరమైన పలు రకాల మందులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెంకట్రావ్‌పేటలో శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ రైతులకు ఆదుకునేందుకు రైతుబీమ పథకం ప్రవేశపెట్టి పది విడుతలుగా రైతులకు ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నాడని దీంతో క్షీరాభిషేకం చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రామాగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శేఖులు, సీలం, కుతుబొద్దీన్, వెంకటేశం, రామానుజం, రాజు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏడాదికి ఘన స్వాగతం


మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్ ప్రాథమిక పాఠశాలలో..


పెద్దశంకరంపేట(మెదక్): పేటలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని పాఠశాలల్లో శనివారం ముందస్తుగా న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు మారుతి, శంకర్, సిద్ధిరాములు తదితరులు కేక్ కట్ చేసి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చెట్లతిమ్మాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణంలోని గీతా స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 2023కు విద్యార్థులు వినూత్నంగా స్వాగతం పలికారు. పాఠశాల మైదానంలో హ్యాపీ న్యూ ఇయర్‌ను ప్రదర్శించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, ప్రిన్సిపాల్ సీ.హెచ్. వెంకట కృష్ణారావు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్,


చేగుంట(తూప్రాన్): పాఠశాలలో..

ఉపాధ్యాయులు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ముందుస్తుగా జరుపుకున్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ ప్రైవేట్ పాఠశాలలో నూతన సంవత్సర ముందస్తుగా నిర్వహించారు. కాళ్ళకల్, మనోహరాబాద్, దండుపల్లి వద్ద గ్రామాల్లో బేకరిలు, స్వీట్ షాపులు, చికెన్ దుకాణాల వద్ద సందడిగా మారింది.


తూప్రాన్: స్కూల్లో నూతన సంవత్సర వేడుకల్లో విద్యార్థులు

కూరగాయల సాగు లాభదాయకం

శివ్వంపేట(నర్సాపూర్): కూరగాయల సాగు లాభదాయకంగా ఉంటుందని సెహగల్ ఫౌండేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ ఖాసీంవలీ, సిబ్బంది లావణ్య అన్నారు. మండల పరిధిలోని ఎదుల్లాపూర్, పోతులబోగూడ గ్రామంలో శనివారం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా రైతులకు కూరగాయ విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. పంట మార్పిడితో రైతులకు అదనపు ఆదాయం ఉంటుందని వారు అన్నారు.


ఎదుల్లాపూర్‌లో కూరగాయల విత్తనాలు అందిస్తున్న దృశ్యం

చాకరిమెట్లలో ప్రత్యేక పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, శ్రీవత్సవ్‌శర్మ సిబ్బంది ఉన్నారు.


ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

వైభవంగా హనుమాన్ చందనోత్సవ పూజలు


చందనోత్సవం చేస్తున్న అయ్యప్పస్వాములు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని అనంతపద్మనాభస్వామి గుట్టపై వెలసిన హనుమాన్ విగ్రహానికి వేదపండితులు సంతోశ్‌శర్మ ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములు శనివారం చందనోత్సవ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు గంగా నరేందర్, రమేశ్‌గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


రేగోడ్(మెదక్): హోమం చేస్తున్న భక్తులు

శివాలయంలో హోమం, ప్రత్యేక పూజలు

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో పలువురు అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో శనివారం గోకర్ణేశ్వర శివాలయంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీక్ష విరమణ కోసం శబరిమలకు వెళ్లారు. కార్యక్రమంలో గురుస్వామి విఠల్‌రావు, స్వాములు ప్రభాకర్, అరవింద్, కృష్ణ తదితరులు ఉన్నారు.

ఐకమత్యంతో అభివృద్ధి

చిలప్‌చెడ్(నర్సాపూర్): పౌరహక్కులు తెలుసుకోవడం వల్ల ప్రజాసమస్యలు దూరం అవుతాయని, గ్రామస్తుల ఐక్యతతో గ్రామ అభివృద్ధి సాధ్యమని ఆర్ఐ నాగరాజు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతీ నెల చివరి తారీకున పౌరహక్కుల సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని అంతారం గ్రామంలో పౌరహక్కుల సదస్సు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. అంటరానితనం, ఆలయాల ప్రవేశం, పౌర సరాఫరాలు, పెన్షన్లు తదితర వివరాల గురించి వారు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బైరి నరేశ్‌ను వెంటనే శిక్షించాలి


నిజాంపేట(మెదక్): పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): అయ్యప్ప స్వామిపై అనుచిన వ్యాఖ్యలు చేసిన బైరి నరేశ్‌ను కఠినంగా శిక్షించాలని, ఆయన దిష్టిబొమ్మను మండలంలోని గోమారం గ్రామంలో శనివారం అయ్యప్ప స్వాములు, వివిధ వర్గాల ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యువకులు, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం యువకులు, హిందూవాహిని సమితి సభ్యులు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఎస్సీ ఎస్టీ కమిషన్ పాలక మండలిని నియమించాలి**

నర్సాపూర్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్‌తో పాటు పాలక మండలిని నియమించాలని రాష్ట్ర హోలియా దాసరి కుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు యాదగిరి ప్రభుత్వాన్ని శనివారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిషన్‌ను ఏర్పాటు చేసి 22 నెలలు గడుస్తున్నా.. చైర్మన్, పాలక మండలి సభ్యులను నియమించకపోవడం సరికాదని చెప్పారు. పాలక మండలిని ఏర్పాటు చేయనందున తమ సమస్యల పరిష్కారం జరగడం లేదని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమకు ఆర్డీఓల ద్వారా కుల సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయని, ఇతర కులాలకు జారీ చేసినట్లుగా మండల తహసీల్దార్‌ల ద్వారానే జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

◆ **ఆర్థిక సాయం**



శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటకు చెందిన పేద కుటుంబానికి చెందిన నారాయణగారి పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ, గౌరీశంకర్, కొండల్, అశోక్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

◆ **మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం**

చిన్నశంకరంపేట(మెదక్): మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం జనవరి 5 వరకు దరఖాస్తులు అందించాలని ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి కోరారు. మండలంలోని ముస్లిం యువకులు స్వయం ఉపాధి పథకాల కోసం మైనారిటి కార్పొరేషన్ రుణం అందించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు అందించి రుణాలను పొందాలని సూచించారు.

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**



నర్సాపూర్: మండలంలోని లింగాపూర్‌కు చెందిన నోముల ప్రభాకర్‌కు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేఖర్ అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనర్సయ్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఆపదలో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం వరం లాంటిదని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆమె శనివారం శివ్వంపేట మండలంలోని దొంతి గ్రామానికి చెందిన రమేశ్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి రెండు లక్షల రూపాయల విలువ చేసే ఎల్ఓసీ(లెటర్ ఆఫ్ క్రెడిట్)ని అందచేశారు. బీఆర్ఎస్ నాయకుడు లాయక్ ఉన్నారు.

◆ **వైకుంఠ ఏకాదశికి ఆలయాలు ముస్తాబు**

అల్లాదుర్గం(మెదక్): వైకుంఠ ఏకాదశికి అల్లాదుర్గం, గడిపెద్దాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర దేవాలయాలు ముస్తాబు అయ్యాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం నుంచి భక్తులు దర్శించుకుంటారని చెప్పారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

◆ **విరాళం**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని కొంతన్‌పల్లిలో కొలువైన వెంకటేశ్వరస్వామి ఆలయానికి పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి రూ.60 వేల విరాళం శనివారం అందజేశారు. ధూపదీప నైవేద్యం పథకానికి రిజిస్ట్రేషన్ చేసేందుకు ఆలయ పురోహితుడు అచ్యుత్‌రామశర్మకు రూ.60 వేల నగదు అందజేశారు. గ్రామంలో ఉన్న పురాతన వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు.

◆ **ఇంటింటి సర్వే**

చేగుంట(తూప్రాన్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో రైతుల ఈకేవైసీ ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ రామాయంపేట ఏడీఏ వసంత సుగుణ మాట్లాడుతూ.. రామాయంపేట, నిజాంపేట, చేగుంట, నార్సింగి మండలాల్లో 4790 మంది రైతులు ఈకేవైసీ చేయించుకోకుండా మిగిలి పోయినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య, సర్పంచ్ మల్లేశం, రైతులు రమేశ్, వెంకటేష్, రాజు, మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): పీఎం కిసాన్ డబ్బుల కోసం రైతుల ఈకేవైసీ చేసేందుకు వ్యవసాయశాఖ అధికారులు రైతుల ఇంటికి వచ్చే అధికారులకు సహకారించాలని వ్యవసాయశాఖ అధికారి లక్ష్మీప్రసన్న కోరారు. శనివారం మండలంలోని చందాపూర్ గ్రామంలో ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతులను గుర్తించి వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఈకేవైసీ పూర్తి చేసినట్లు తెలిపారు. నాగేంద్రబాబు ఉన్నారు.

◆ **లింక్ రోడ్డు పనులు వివరాల సేకరణ**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో లింక్ రోడ్లు నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరైన సంగతి విధితమే. శనివారం ఆర్అండ్‌బీ డిప్యూటీ ఈఈ (నర్సాపూర్) శ్రీనివాస్ మండలంలో మంజూరైన లింక్ రోడ్ల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటయ్యే రోడ్ల వివరాలు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఉన్నారు.

ముగిసిన సహస్ర చండీ మహాయాగం

హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు

తూప్రాన్: పట్టణ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ సమీపంలోని లలితా పరమేశ్వరీ దేవాలయంలో ఆలయ వ్యవస్థాపకుడు సోమయాజుల రవీంద్రశర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సహస్ర చండీ మహాయాగం ఐదో రోజు ముగిసింది. ఇందులో భాగంగా పూర్ణాహుతి అనంతరం ఋత్వికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నైమిశారణ్యం అర్చకుడు భాస్కర్ శర్మ, గాణ్గపూర్ అర్చకుడు ప్రసన్నభట్, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మెదక్ జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత, తూప్రాన్ మునిసిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


హోమం చేస్తున్న పండితులు

మహిళా సంఘాలకు రుణ సదుపాయం

కౌల్దారం(నర్సాపూర్): మండలంలోని మంబోజిపల్లి డీసీసీబి బ్యాంకు ద్వారా మహిళా సంఘాలకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆ బ్యాంక్ మేనేజర్ సౌభాగ్య తెలిపారు. శనివారం మండలంలోని చిన్నఘనపూర్ గ్రామంలో విలేజ్ లెవెల్ ప్రోగ్రాంలో భాగంగా బ్యాంకు ద్వారా అందిస్తున్న రుణాలపై మహిళా సంఘాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని అధ్యక్షతన సమావేశం నిర్వహించగా, బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. గ్రూపులోని సభ్యులకు రూ.1లక్ష నుంచి రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు గోల్డ్, ఎడ్యుకేషన్ లోన్స్ 10.5 శాతం వడ్డీ రేటుపై ఎల్టీ లోన్స్ తదితర అన్ని రకాల లోన్‌లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. హౌసింగ్ లోన్స్ సైతం బ్యాంకు ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఏ కవిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


రుణాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సర్పంచ్‌లను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

రామాయంపేట(మెదక్): నిధులు మళ్లిస్తూ సర్పంచ్‌లను ప్రభుత్వం ఇబ్బందులపాలు చేస్తుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఆరోపించారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులను ప్రభుత్వం మళ్లించడం బాధాకరమన్నారు. గ్రామాల్లో సమస్యలతో ప్రజలు తల్లడిల్లుతున్నారని, నిధుల మళ్లింపుతో సర్పంచ్‌లు గ్రామాల్లో చిన్న చిన్న పనులు సైతం చేసుకోలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం సర్పంచ్‌లను నిర్లక్ష్యం చేయడం తగదని చెప్పారు. ఈ విషయమై సీఎం వెంటనే చర్యలు తీసుకొని మళ్లించిన నిధులను తిరిగి వారి ఖాతాల్లో జమ చేయాలని శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయమై మంత్రి ఎర్రబెల్లి పత్రికా ముఖంగా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.


శశిధర్‌రెడ్డి

నిధులు విడుదల చేయాలి

మెదక్‌జోన్: గ్రామాలకు రావాల్సిన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఫలితంగా ఐదు మాసాలుగా పల్లెల్లో అభివృద్ధి కుంటు పడిందని వెంటనే నిధులను విడుల చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులను విడుదల చేసి, ఆదుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థుల మాక్ పార్లమెంట్

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో మంజీరా విద్యాలయం విద్యార్థులు శనివారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్లమెంట్ స్పీకర్, ఎంపీలు, కేంద్ర మంత్రులుగా వ్యవహరించి దేశానికి సంబంధించిన పలు సమస్యలను సభ ముందుకు తీసుకెళ్లారు. ప్రధానిగా హాసినీ, స్పీకర్‌గా అశ్రీజ, మంత్రులుగా, ఎంపీలుగా వ్యవహరించిన విద్యార్థులు అసలు సభను తలపింపజేశారు. దేశభద్రత, అగ్నిపథ్, రైతు సమస్యలపై సభలో చర్చ నిర్వహించారు. క్వశ్చన్ అవర్, జీరో అవర్, బడ్జెట్ ప్రతిపాదన, తదితర విషయాల గురించి సభలో చర్చించారు. సభ ఆద్యాంతం ఆసక్తికరంగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సురేశ్, ఉపాధ్యాయులు వాసవి, రాంరెడ్డి, శ్రీశైలం, అనిల్, సుధాకర్, మీనా, అమూల్య కృష్ణప్రియ, తదితరులు పాల్గొన్నారు.


మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్న విద్యార్థులు

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నర్సాపూర్: నర్సాపూర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి శనివారం యూత్ కాంగ్రెస్ పిలుపు ఇవ్వడంతో ముందస్తుగా స్థానిక ఎస్ఐ గంగరాజు ఆధ్వర్యంలో పోలీసులు నర్సాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులుగౌడ్, సురేశ్‌నాయక్, అశోక్‌గౌడ్, మణిదీప్, దుర్గేశ్, శ్రీశైలంయాదవ్ తదితరులను అదుపులోకి తీసుకొని సాయంత్రం విడిచిపెట్టారు.

టేక్మాల్(మెదక్): నిరుద్యోగ యువకులతో ప్రభుత్వం చెలగాటం అడుతుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్ మండిపడ్డారు. పోలీస్ ఉద్యోగ నియామకాల్లో రాత పరీక్షలో తప్పులు, ఈవెంట్లలో లాంగ్ జంప్ దూరాన్ని పెంచడంతో అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో మండల కోఆప్షన్ సభ్యులు మజహర్, పీఏసీఎస్ డైరెక్టర్ పాపయ్య, నాయకులు సాగర్, రాజేశ్వర్‌గౌడ్, కిషోర్, సోలాపూర్ రాజు, అనిల్, శివమల్లయ్య, నవీన్, ఆగమయ్య ఉన్నారు.


పోలీసుల అదుపులోకి కాంగ్రెస్ నాయకులు

అల్లాదుర్గం(మెదక్): మండల యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఇందులో యువజన కాంగ్రెస్ నాయకులు మహేశ్, రవి, అభిలాశ్‌రెడ్డి, జైపాల్, రేవంత్, శ్రీకాంత్, భేతయ్య, భాస్కర్‌లు ఉన్నారు.

కౌల్దారం(నర్సాపూర్): మండలం కేంద్రంలో అరెస్టు అయిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, దుర్గేష్, నాయకులు అనిల్ కుమార్, వెంకట్‌గౌడ్, ఉపేందర్, రాజు, ప్రభాకర్, రమేశ్, సమీర్, ఆయూబ్, కలీం, ఫీరోజ్, వెంకట్, శ్రీను, సురేశ్, దుర్గాప్రసాద్, రవి, ప్రభాకర్, మహేందర్, తదితరులు ఉన్నారు.

కేలండర్, డైరీ ఆవిష్కరణ


నర్సాపూర్: కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

నర్సాపూర్: నర్సాపూర్ బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్‌కు చెందిన ఆర్ఎం గ్రూప్ కేలండర్‌ను శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లిగోపి, నాయకులు రమేశ్‌గౌడ్, రవిగౌడ్, ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని కేతకీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు రావాలని బండిసంజయ్‌కుమార్‌ను ఆహ్వానించామని మల్లేశ్‌గౌడ్ వివరించారు.

శివ్వంపేట(నర్సాపూర్): నూతన సంవత్సర కానుకగా జిల్లాలోని ప్రజాప్రతినిధులకు జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు హరికృష్ణ డైరీలు, కేలండర్లను శనివారం అందజేశారు.

మనోహరాబాద్(తూప్రాన్): డీసీసీబీ నూతన ఆంగ్ల కేలండర్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత మండలం కేంద్రంలోని జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, డీసీసీబి బ్యాంక్ మేనేజర్ భాగ్యలక్ష్మి, ఐకేపీ ఏపీఎం పెంటాగౌడ్, నాయకులు నాగిరెడ్డి, రమేశ్‌గౌడ్, వెంకట్‌గౌడ్, మండల సీసీలు కృష్ణవేణి, విజయలక్ష్మి, శోభారాణి, మండల సమైఖ్య అధ్యక్షురాలు అనిత, సీఏలు, వీఓఏలు పాల్గొన్నారు.


మనోహరాబాద్(తూప్రాన్): కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత